క్లుప్తంగా

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



పెరిగిన గోదావరి వరద ఉధృతి

కుక్కునూరు: గోదావరి వరద ఉధృతంగా ప్రవహిస్తున్న నేపథ్యంలో మండల ప్రజలు నదిలోకి వెళ్లొద్దని తహసీల్దార్ రమేష్‌బాబు హెచ్చరించారు. సోమవారం ఆయన ఈ విషయమై విలేకరులతో మాట్లాడారు. గోదావరి నదికి ఎగువన కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో వరద ఉధృతి పెరుగుతుందని మండల ప్రజలు బతుకమ్మల నిమజ్జనానికి, చేపలు పట్టేందుకు, నదీ స్నానానికి వరద ఉధృతిని చూసేందుకు, నదిని దాటేందుకు నది వద్దకు వెళ్లొద్దని సూచించారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు.

ఖాతాదారులకు డిపాజిట్లు చెల్లిస్తాం



సమావేశంలో మాట్లాడుతున్న జోనుబోయిన సోంబాబు

టి.నరసాపురం: సభ్యుల సహకారంతో బకాయిలు వసూలు చేసి డిపాజిట్ దారులకు చెల్లిస్తామని సహకార సంఘం చైర్మన్ జోనుబోయిన సోంబాబు అన్నారు. టి.నరసాపురం సహకార సంఘ వాటర్ ప్లాంట్ వద్ద సోమవారం సంఘం మహాజన సభ నిర్వహించారు. ఈ సభలో పలువురు సభ్యులు గత కొంతకాలంగా చెల్లించకుండా ఉన్న డిపాజిట్లు సొమ్మును చెల్లించాలని, వాయిదా మీరిన బకాయిలను వసూలు చేయాలని, ఓఎఫ్ రుణాలపై వసూలు చేసే వడ్డీని తగ్గించాలని కోరారు. కార్యక్రమంలో సంఘ సభ్యులు మోదుగు రామారావు, హుజూరు నాగమణి తదితరులు పాల్గొన్నారు.

ముంపు పొలాల పరిశీలన



ముంపు పొలాలను పరిశీలిస్తున్న ఏవో

పోలవరం రూరల్: కొండవాగుల నీటితో పాటు గోదావరి నీరు తోడు కావడంతో పోలవరంలో ముంపునకు గురైన పంట పొలాలను మండల వ్యవసాయశాఖ అధికారి కె.రాంబాబు, సోమవారం రైతులతో కలిసి పరిశీలించారు. పోలవరం నుంచి కదేరికి వెళ్లే రోడ్డు మార్గంలో సుమారు 240 ఎకరాలు నాట్లు వేసిన పొలాలు ముంపునకు గురైనట్లు ప్రాథమికంగా అంచనా వేశామని తెలిపారు. నాలుగు సార్లు గోదావరి వరద ఎగపోటుతో ముంపునకు గురయ్యాయి. గోదావరి వరద పూర్తిగా తగ్గితే తప్ప నీరు మొత్తం నదిలోకి చేరే పరిస్థితి లేదని అప్పటికి పొలాలు పూర్తిగా దెబ్బతినే పరిస్థితి ఉందని రైతులు తెలిపారు. నివేదికను ప్రభుత్వానికి పంపుతామని ఏవో తెలిపారు.

రైతు నేత యార్లగడ్డ మృతి తీరని లోటు



సూర్యారావు చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న జెట్టి గురునాథరావు

కొయ్యలగూడెం: రైతు నాయకుడు యార్లగడ్డ సూర్యారావు మృతి సరిపల్లి సొసైటీ పరిధిలోని రైతాంగానికి తీరని లోటని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జెట్టి గురునాథరావు పేర్కొన్నారు. సోమవారం మాజీ ఎంపీటీసీ మట్టా సత్యనారాయణ ఇంటి వద్ద సూర్యారావు సంస్మరణ కార్యక్రమం వైఎస్సార్‌సీపీ శ్రేణుల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆయన బంధువైన సత్యనారాయణను, కుటుంబ సభ్యులను గురునాథరావు పరామర్శించారు. బాలం సుబ్బారావు, మన్యం రవి, దగ్గు బాబు, దగ్గు సూరిబాబు, మండపాటి రామకృష్ణ, దూలపల్లి కాంతారావు, మద్దాల భాస్కరరావు, మన్యం రమణ, తాడేపల్లి మధు, వామిశెట్టి సత్తిపండు తదితరులు పాల్గొన్నారు.

కళాకారుడు బుద్దాల సత్యనారాయణకు సత్కారం

జంగారెడ్డిగూడెం: ప్రముఖ కళా కారుడు, సినీ నిర్మాత బుద్దాల సత్యనారాయణను ఘనంగా సత్కరించారు. జంగారెడ్డిగూడెం ఆటోనగర్‌లో దసరా ఉత్సవాల సందర్భంగా మాజీ సర్పంచ్, ప్రముఖ నాటిక కళాకారుడు, సినీ నిర్మాత, బుద్దాల సత్యనారాయణ ప్రధాన పాత్రతో సత్య హరిశ్చంద్ర పౌరాణిక నాటిక ప్రదర్శించారు. రాష్ట్ర జానపద కళాకారుల అధ్యక్షుడు ఎల్ఆర్ కృష్ణబాబు, పెనుమర్తి రామ్‌కుమార్, టుబాకో బోర్డు అధ్యక్షుడు గంటసాల గాంధీ, వైఎస్సార్ సీపీ నాయకులు ముప్పిడి శ్రీనివాస్, తిరుమలశెట్టి రవికుమార్, కొరడ్ల వీరభద్రరావు పాల్గొన్నారు.

సరస్వతీ నమస్తుభ్యం

ద్వారకాతిరుమల: చదువుల తల్లి సరస్వతీదేవిగా క్షేత్ర దేవత శ్రీకుంకుళ్లమ్మ సోమవారం భక్తులకు దర్శనమిచ్చారు. కుంకుళ్లమ్మ ఆలయంలో దేవీ నవరాత్రి ఉత్సవాలు వైభవంగా నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా అమ్మవారు రోజుకో ప్రత్యేక అలంకరణలో భక్తులకు అభయ ప్రదానం చేస్తున్నారు. వీణాపాణి అయిన అమ్మవారిని అధిక సంఖ్యలో భక్తులు దర్శించుకున్నారు.

సరస్వతీ దేవిగా వాసవీమాత

స్థానిక ఆర్యవైశ్య కల్యాణ మండప ఆవరణలోని ఆలయంలో కొలువైన శ్రీవాసవీ కన్యకాపరమేశ్వరి అమ్మవారు సోమవారం సరస్వతీదేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. దసరా ఉత్సవాలను పురస్కరించుకుని అమ్మవారు రోజుకో ప్రత్యేక అలంకారంలో భక్తులను కటాక్షిస్తున్నారు.

భారీ అన్నసమారాధన

మండలంలోని గుండుగొలనుకుంటలో శ్రీకండిగలమ్మ, పోతురాజు స్వామి వార్ల ఆలయం వద్ద సోమవారం మధ్యాహ్నం భారీ అన్నసమారాధనను నిర్వహించారు. ముందుగా ఆలయ నిర్వాహకుడు చిలుకూరి ధర్మరావు కుటుంబ సభ్యులతో కలిసి సరస్వతీదేవి అలంకారంలో ఉన్న కండిగలమ్మకు విశేష పూజలు నిర్వహించారు. అనంతరం అన్నసమారాధనను ప్రారంభించారు.

వీణావాణిగా కనకదుర్గమ్మ

కొయ్యలగూడెం: శరన్నవరాత్రుల్లో భాగంగా కనకదుర్గమ్మ సరస్వతీదేవి అలంకరణలో సోమవారం భక్తులకు దర్శనమిచ్చారు. కొయ్యలగూడెంలోని శ్రీచక్ర సహిత కనకదుర్గమ్మ సరస్వతిగా, వాసవీ మాత దుర్గాదేవి అలంకరణలతో పూజలు అందుకున్నారు. చిన్నారులు సామూహిక సరస్వతీ పూజలు నిర్వహించారు. బయ్యన్నగూడెంలోని కనకదుర్గమ్మ, వై.జంక్షన్‌లోని కనకదుర్గమ్మను వీణా వాణిగా, హంసవాహినిగా అలంకరించారు. యర్రంపేట, కన్నాపురం, గవరవరం, పొంగుటూరు, అచ్చుతాపురం, ఆలయాలలో విద్యార్థులు సరస్వతి అలంకరణతో ఉన్న కనకదుర్గమ్మ విగ్రహాల వద్ద విద్యా సామగ్రి ఉంచి, పూజలు నిర్వహించారు.

సరస్వతీదేవిగా కనకదుర్గమ్మ

లింగపాలెం: లింగపాలెం మండలంలో దసరా ఉత్సవాల్లో భాగంగా ఎనిమిదో రోజైన సోమవారం ధర్మాజీగూడెంలోని శ్రీకనకదుర్గమ్మ సరస్వతీదేవి రూపంలో భక్తులకు దర్శనమిచ్చారు.



జంగారెడ్డిగూడెం: సరస్వతీదేవిగా నూకాలమ్మ



లింగపాలెం: సరస్వతీదేవిగా కనకదుర్గమ్మ



కొయ్యలగూడెం: హంస వాహినిగా కనకదుర్గమ్మ

అమ్మవారికి పంచామృత అభిషేకాలు, కుంకుమ పూజలు చేశారు. ఆలయ కమిటీ భక్తులకు ప్రసాదాలు అందజేశారు. ఆలయ పూజారి దుర్గమ్మ భక్తులచే పూజలు చేయించి వారికి అభిషేకాలు చేయించారు. స్థానిక శివాలయం కనకదుర్గమ్మకు భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ అర్చక స్వామి అయిలూరి ఈశ్వర ప్రసాదశర్మ ఆధ్వర్యంలో పూజలు నిర్వహించారు.

పలు రూపాల్లో అమ్మవార్ల దర్శనం

జంగారెడ్డిగూడెం: పట్టణంలో కొలువైన అమ్మవార్లు 8వ రోజు మూలానక్షత్రం పురస్కరించుకుని సరస్వతి దేవి అలంకరణలో పూజలు అందుకున్నారు. గ్రామదేవత గంగానమ్మ, నూకాలమ్మ, ముత్యాలమ్మ, వాసవీ కన్యకాపరమేశ్వరి, కనకదుర్గమ్మ, జ్ఞానసరస్వతి అమ్మవార్లు సరస్వతి దేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. గంగానమ్మ ఆలయంలో మూలానక్షత్రం సందర్భంగా ఆలయ ప్రాంగణంలో ఉదయం 600 మంది పిల్లలతో సరస్వతీదేవి పూజలు నిర్వహించారు. ప్రధాన పూజలో బంగారు సూర్యనారాయణ, శివలక్ష్మి దంపతులు, రాజాన సత్యనారాయణ, రామలక్ష్మి దంపతులు, కేతినేని నాగబాబు, పావని దంపతులు, మాడా గణేష్, శ్రీదేవి దంపతులు, శ్రీనివాస్ దంపతులు, సతీష్ దంపతులు పాల్గొన్నారు. అమ్మవారి అలంకారం నిమిత్తం చీరను ఆలయ కమిటీ సెక్రటరీ కందుపాటి శ్రీనివాసరావు సమర్పించగా, ప్రసాద వితరణ అభిలాషరెడ్డి దంపతులు, కొల్లి రాంబాబు, వరలక్ష్మి దంపతులు నిర్వహించారు. నూకాలమ్మ అమ్మవారి ఆలయంలో అర్చకులు మహేష్‌వర్మ అర్చకత్వంలో ఆలయ కళ్యాణ కళా వేదిక వద్ద చిన్నారులతో సామూహిక సరస్వతి పూజలు నిర్వహించారు. కె.విజయ పవన్‌శర్మ చిన్నారులకు, భక్తులకు సరస్వతి పూజా విశిష్టతను వివరించారు. వీవీ సీతారామారావు, పీపీఎస్ చంద్రరావు, పోలిన రాములు, ప్రతిభ ఎడ్యుకేషనల్ సొసైటీ యాజమాన్యం వస్త్రాలంకరణ, పుష్పాలంకరణ, ప్రసాద వితరణకు సహకరించగా, న్యూ రవి స్వీట్స్ అధినేత ఈదుపల్లి అప్పారావు కుటుంబ సభ్యులు 51 కేజీల డ్రైఫ్రూట్ లడ్డూను సమర్పించినట్లు ఆలయ శాశ్వత కమిటీ చైర్మన్ రాజాన సత్యనారాయణ తెలిపారు. వాసవీ కన్యకాపరమేశ్వరి ఆలయంలో 1500 మంది విద్యార్థులతో సరస్వతీ పూజలు నిర్వహించారు. కొనకళ్ల సోమేశ్వరరావు దంపతులు పుస్తకం, పెన్నులు అందజేశారు. జెడ్పీ హైస్కూల్ వద్ద కొలువైన కనకదుర్గమ్మ వీణావాణిగా పూజలందుకుంది. గుర్వాయిగూడెం అయ్యప్ప ఆలయంలో ఉపాలయమైన జ్ఞాన సరస్వతి అమ్మవారికి విశేష పూజలు నిర్వహించారు. చిన్నారులతో సామూహిక అక్షరాభ్యాసం నిర్వహించారు.

విద్యార్థులతో సరస్వతీ పూజలు

దసరా ఉత్సవాల సందర్భంగా జంగారెడ్డిగూడెం మండలం లక్కవరం గ్రామ దేవతైన మహాలక్ష్మి దేవాలయంలో మూలా నక్షత్రం సందర్భంగా సామూహిక సరస్వతీ పూజలు నిర్వహించారు. పూజా కార్యక్రమాల్లో వందల సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు. దేవస్థానం కమిటీ అమ్మవారి ఫొటోలు, పూజా సామగ్రి విద్యార్థులకు అందజేశారు. శారదా దేవికి సహస్ర నామాలతో కుంకుమార్చన చేశారు. కార్యక్రమాన్ని దేవస్థాన కమిటీ విజ్జు వెంకటస్వామి నాయుడు ఆధ్వర్యంలో నిర్వహించారు.

సరస్వతిగా అమ్మవారు

పోలవరం రూరల్: శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా కనకదుర్గమ్మను సోమవారం సరస్వతీదేవిగా అలంకరించి పూజలు నిర్వహించారు. మహిళలు సామూహిక కుంకుమ పూజలు, లలితా సహస్ర నామ పారాయణలు చేపట్టారు.

సామూహిక సరస్వతి పూజలు

టి.నరసాపురం: దసరా శరన్నవరాత్రి ఉత్సవాలలో సోమవారం మూలా నక్షత్రం సందర్భంగా అమ్మవార్లను సరస్వతి దేవిగా అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండలంలో వాడవాడలా ఆలయాల వద్ద నెలకొల్పిన అమ్మవారి విగ్రహాల వద్ద సామూహిక సరస్వతీ పూజలు నిర్వహించారు. ప్రధానంగా టి.నరసాపురం కనకదుర్గ అమ్మవారి ఆలయం వద్ద, గీతా మందిరం వద్ద శివాలయం వద్ద, టి.నరసాపురం, మక్కినవారిగూడెం, తిరుమలదేవిపేట, బొర్రంపాలెం, బండివారిగూడెం, అప్పలరాజుగూడెంలలో ఏర్పాటు చేసిన మండపాల వద్ద భక్తులు పాల్గొని పూజలు నిర్వహించారు.



కొయ్యలగూడెం: సామూహిక పూజలు చేస్తున్న భక్తులు



జంగారెడ్డిగూడెం: సరస్వతీ పూజలు నిర్వహిస్తున్న భక్తులు



ద్వారకాతిరుమల: అన్నసమారాధనలో పాల్గొన్న భక్తులు

సమస్యలు పరిష్కరించాలి



వినతిపత్రం అందజేస్తున్న సచివాలయ ఉద్యోగులు

టి.నరసాపురం: సమస్యలు పరిష్కరించే వరకు నిరసన చేస్తామని సచివాలయ ఉద్యోగులు తెలిపారు. సోమవారం ఎంపీడీవో కార్యాలయం వద్ద నిరసన తెలిపి, ఎంపీడీవోకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమయపాలనతో కూడిన విధులు కేటాయించాలని, ప్రమోషన్ ఛానల్ ఏర్పాటు చేయాలని, నోషనల్ ఇంక్రిమెంట్లు మంజూరు చేయాలని కోరారు.

కూటమి అరాచకాలను అడ్డుకునేందుకు డిజిటల్ బుక్

బుట్టాయగూడెం: కూటమి ప్రభుత్వ అరాచకాలను ఎదుర్కోవడానికి వైఎస్సార్ సీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రత్యేక డిజిటల్ బుక్ యాప్‌ను అందుబాటులోకి తీసుకొచ్చారని వైఎస్సార్ సీపీ జీలుగుమిల్లి మండల కన్వీనర్ చందా ప్రసాద్, పార్టీ జిల్లా కార్యదర్శి బోదా శ్రీనివాసరెడ్డి అన్నారు. జీలుగుమిల్లి మండలం కామయ్యపాలెంలో డిజిటల్‌యాప్ క్యూఆర్ కోడ్ పోస్టర్‌ను సోమవారం పార్టీ నాయకులు విడుదల చేశారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ మల్లం వసంతరావు, వైఎస్సార్ సీపీ స్టేట్ సమాచార హక్కు చట్టం కార్యదర్శి తగరం రాంబాబు, వైఎస్సార్ సీపీ నాయకులు ఉప్పల రాంపండు, సోమగాని శ్రీను, ఉప్పల లలిత కుమారి, సున్నం సురేష్, బోడిక భోగేశ్వరరావు, దొడ్డాకుల జగదీష్, దొడ్డాకుల నాగేశ్వరరావు, ఆకుల రవి, బొంతు వెంకట్, ములకాల బాబు, శివ, ప్రగడ నాగు, తదితరులు పాల్గొన్నారు.



బుట్టాయగూడెం: పోస్టర్‌ను విడుదల చేస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు



వేలేరుపాడు: డిజిటల్ బుక్‌ను ఆవిష్కరిస్తున్న నేతలు

వైఎస్సార్ సీపీకి డిజిటల్ బుక్ రక్ష

వేలేరుపాడు: వైఎస్సార్ సీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన డిజిటల్ బుక్ వైఎస్సార్ సీపీ కార్యకర్తలకు, సామాన్యులకు రక్షణ కవచం లాంటిదని, వేలేరుపాడు మండల వైఎస్సార్‌సీపీ నేతలు పేర్కొన్నారు. సోమవారం ఎర్రబోరు వైఎస్సార్ విగ్రహం వద్ద డిజిటల్ బుక్ క్యూ ఆర్ కోడ్ పోస్టర్లను ఆవిష్కరించారు. జెడ్పీటీసీ గుజ్జా రామలక్ష్మి, ఎంపీటీసీలు కొమ్మరాజు రాంబాబు, తాట్కూరుగొమ్ము సర్పంచ్ కట్టి ఉదయ్‌కిరణ్, ఎండీ షౌకత్ హుస్సేన్, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ కేసగాని శ్రీనివాసగౌడ్, కామినేని వెంకటేశ్వరావు, కొలూరి సత్తిరాజు, జార్జి బిక్షం, చక్రి, రమేష్, రాము, ఆరిఫ్, చిన్ని, గోలి వెంకన్న పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

కొయ్యలగూడెం: కొయ్యలగూడెం సబ్ స్టేషన్ నుంచి కన్నాయిగూడెం, కన్నాపురం, పవర్ గ్రిడ్ ఫీడర్స్ పరిధిలో మంగళవారం విద్యుత్ సరఫరా నిలిపివేస్తామని ఏఈ ఎస్‌వీ రామారావు పేర్కొన్నారు. డీఈ పీర్ అహ్మద్‌ఖాన్ సూచనల మేరకు ఆర్‌డీఎస్ఎస్ పనుల నిమిత్తం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు సరఫరా నిలిపివేస్తామన్నారు. ఫీడర్‌పై ఉన్న కొయ్యలగూడెం, పరింపూడి, అచ్యుతాపురం, గవరవరం, పొంగుటూరు, గ్రామాల వ్యవసాయ వినియోగదారులకు ఉదయం 7 నుంచి 10 గంటల వరకు త్రీఫేస్ సప్లై ఉంటుందన్నారు. మళ్లీ మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 6 గంటల వరకు త్రీఫేస్ సరఫరా చేస్తామన్నారు. తిరిగి రాత్రి 9 నుంచి సరఫరా చేస్తామని వినియోగదారులు సహకరించాలని కోరారు.

రుణాలకు నిధులు మంజూరు చేయాలి

చింతలపూడి: రైతుల రుణాలకు రూ.9 కోట్ల నిధులు మంజూరు చేయాలని జిల్లా సహకార కేంద్ర బ్యాంక్‌కు ప్రతిపాదనలు పంపినట్లు స్థానిక సొసైటీ చైర్మన్ తిరుమెల్లి రామారావు తెలిపారు. ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం మహాజన సభ సమావేశం సోమవారం సొసైటీ ప్రాంగణంలో అధక్షుడు టి.రామారావు అధ్యక్షతన నిర్వహించారు. 2024–2025 సంవత్సరం కాలానికి జమా ఖర్చులు, వాటి వివరాలను సొసైటీ సీఈవో ఎంవీఆర్ బాలకృష్ణ రైతులకు వివరించారు. సొసైటీకి సూపర్ మార్కెట్, ఆయిల్‌పామ్, వేబ్రిడ్జి, పెట్రోల్ బంక్ ఏర్పాటు చేయాలని మహాజన సభలో తీర్మానించారు. సమ్మిటవారిగూడెంలో పంట పొలాలకు పురుగు మందులు పిచికారీ చేసే డ్రోన్ యంత్రాన్ని సబ్సిడీ ద్వారా అందించినట్లు తెలిపారు. రైతులు వీటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్లు నందిపాం నాగేశ్వరరావు, చిక్కాల శ్రీనివాసరావు, సొసైటీ మాజీ చైర్మన్ నలమాటి రామకృష్ణ, మాజీ సర్పంచ్ చిట్లూరి ధర్మరాజు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న సొసైటీ చైర్మన్ తిరుమెల్లి రామారావు

కుల వివక్షకు వ్యతిరేకంగా పోరాడుదాం

బుట్టాయగూడెం: మహాత్మా జ్యోతీరావు పూలే స్థాపించిన సత్యశోధక్ 153వ ఆవిర్భవ వారోత్సవ సభ స్థానిక జిల్లా పరిషత్ హైస్కూల్ ఆవరణంలో సోమవారం పీడీఎస్‌యూ జిల్లా ఉపాధ్యక్షుడు బన్నే వినోద్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ధర్ముల సురేష్ మాట్లాడుతూ మహాత్మా జ్యోతీరావు పూలే 19వ శతాబ్దంలో అంటరానితనం, కుల వివక్షత, లింగ అసమానతలకు వ్యతిరేకంగా పోరాడారన్నారు. ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ పోరాడాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పీడీఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఇ.భూషణం, పీవైఎల్ నాయకులు కెచ్చెల పోతురెడ్డి, కట్టం శివ, మాజీ సర్పంచ్ కెచ్చెల చిన్నారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



కార్యక్రమంలో మాట్లాడుతున్న సురేష్

కుల నిర్మూలన ఆచరణాత్మక కార్యక్రమం

వేలేరుపాడు: సత్యశోధక్ సమాజ్ ఏర్పడి 152 సంవత్సరాలు అయిన సందర్భంగా కుల నిర్మూలన ఆచరణాత్మక కార్యక్రమం సీపీఐఎంఎల్ మాస్ లైన్ ఏలూరు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు. వేలేరుపాడు మండలం జిన్నెలగూడెంలో పార్టీ జిల్లా నాయకులు గడ్డం ముత్యాలరావు అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో పార్టీ ఏలూరు జిల్లా కార్యదర్శి ఎస్.కె గౌస్ మాట్లాడారు. సీపీఐ జిల్లా నాయకులు కరటం వీరస్వామి, రామారావు, ఎంపీటీసీ చంద్రరరావు పాల్గొన్నారు.

బాలకృష్ణ ఎమ్మెల్యే పదవికి అనర్హుడు



సమావేశంలో మాట్లాడుతున్న చిటికెన శ్రీనివాస్

కొయ్యలగూడెం: హిందూపురం ఎమ్మెల్యే, నటుడు నందమూరి బాలకృష్ణ ఆ పదవికి అనర్హుడని వైఎస్సార్ సీపీ రాష్ట్ర ప్రచార కార్యదర్శి చిటికెన శ్రీనివాస్ పేర్కొన్నారు. సోమవారం ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ తాడిగడప రామకృష్ణ, పార్టీ శ్రేణులతో కలిసి ప్రసంగించారు. వైఎస్సార్ సీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని కించపరిచే విధంగా బాలకృష్ణ మాట్లాడటాన్ని దుయ్యబట్టారు. కార్యక్రమంలో మోపిదేవి వాసు, ఏలేటి భాస్కర్, పులపాకుల రాజేంద్రప్రసాద్, కుందుర్తి రమేష్, చిర్రా వినోద్, అశోక్, జక్కు మంగారావు, ఏలేటి సుబ్బు, ఎన్నారై రోహిత్, మద్దిపాటి కిషోర్, ఏలేటి సునీల్, జయవరపు రాజేష్, శ్రీకాకుళం చందు, కట్టా రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

సబ్ జైలు ఆకస్మిక తనిఖీ

చింతలపూడి: ఏపీ ఉన్నత న్యాయస్థానం ఆదేశాల మేరకు ఉమ్మడి జిల్లాల ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ చైర్మన్ ఎస్.శ్రీదేవి సోమవారం చింతలపూడి సబ్ జైలును ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ప్రధాన న్యాయమూర్తి నిందితుల కేసుల వివరాలు వారికి అందిస్తున్న ఆహార పదార్థాలు మంచినీటి సౌకర్యాలను పరిశీలించారు. అదే విధంగా సబ్‌జైలులో అనారోగ్యంగా ఉన్న నిందితుల గురించి ఆరా తీశారు. అనంతరం మాట్లాడుతూ జైలు ప్రాంగణంలో ఉచిత న్యాయ సహాయ కేంద్రాన్ని అవసరమైన వారు ఉపయోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె.రత్నప్రసాద్, జైలు సూపరింటెండెంట్ కృపానందం, బార్ అసోసియేషన్ సభ్యులు, కోర్టు సిబ్బంది, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



సబ్ జైలులో ఖైదీల ఆహారాన్ని పరిశీలిస్తున్న జిల్లా జడ్జి శ్రీదేవి

పీజీఆర్ఎస్‌లో 15 అర్జీలు

జంగారెడ్డిగూడెం: ఆర్డీవో కార్యాలయంలో పీజీఆర్ఎస్ కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఆర్డీవో ఎం.ముక్కంటి ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పీజీఆర్ఎస్‌లో వచ్చిన ఫిర్యాదుల పరిష్కారంలో ప్రజల సంతృప్తి స్థాయి మెరుగ్గా ఉండేలా పరిష్కరించాలని సూచించారు. సోమవారం నిర్వహించిన పీజీఆర్ఎస్‌లో 15 అర్జీలు అందాయన్నారు. కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

అధికారులు సమన్వయంతో పనిచేయాలి



సమావేశం పాల్గొన్న కౌన్సిలర్లు



మాట్లాడుతున్న చైర్‌పర్సన్ బత్తిన లక్ష్మి

జంగారెడ్డిగూడెం: పట్టణాభివృద్ధికి అధికారులు, కౌన్సిలర్లు సమన్వయంతో పనిచేయాలని మున్సిపల్ చైర్‌పర్సన్ బత్తిన లక్ష్మి అన్నారు. సోమవారం స్థానిక మున్సిపల్ కార్యాలయ సమావేశ మందిరంలో కౌన్సిల్ సమావేశం బత్తిన లక్ష్మి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె పట్టణంలో అన్ని వార్డుల అభివృద్ధికి కృషి చేస్తున్నామన్నారు. కౌన్సిల్ సభ్యులు చిటికెల అచ్చిరాజు, ఇందిరా ప్రియదర్శిని, ముప్పిడి అంజి, వలవల తాతాజీ, కంచర్ల గీతాకుమారి, దొంతు మధవ, నేట్ర సుబ్బలక్ష్మి తదితరులు మాట్లాడుతూ పట్టణంలో వీధి దీపాలు సరిగా పనిచేయడం లేదని అధికారులు దృష్టి సారించాలన్నారు. ఎస్ఆర్ నగర్‌లో రోడ్డు పూర్తిగా ధ్వంసమైందని మరమ్మతులు చేపట్టాలని సుబ్బలక్ష్మి కోరారు. సమావేశంలో కమిషనర్ కేవీ రమణ, అధికారులు, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

రైతాంగాన్ని ఆదుకోవాలి

కుక్కునూరు: గోదావరి వరదలకు కుక్కునూరు మండలంలో నష్టపోయిన రైతులను ఆదుకోవాలని సీపీఐ మండల కార్యదర్శి కొన్నె లక్ష్మయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సీపీఐ కార్యాలయంలో ఏపీ మహిళా సమాఖ్య ఏలూరు జిల్లా అధ్యక్షురాలు వరకా శ్యామల అధ్యక్షతన సోమవారం మండల కార్యవర్గ సమావేశం నిర్వహించారు. లక్ష్మయ్య మాట్లాడుతూ వరదలతో ఏజెన్సీలో ప్రధానంగా పత్తి, మిర్చి రైతులు తీవ్రంగా నష్టపోయారని ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకోవాలని ఆయన కోరారు. ఏలూరు జిల్లా సమితి సభ్యులు ఐతా సురేష్‌బాబు, సహాయ కార్యదర్శి కూరాకుల బాబూరావు, గిరిజన సంఘ నేత పాపారావు పాల్గొన్నారు.

చిరు వ్యాపారులకు లోక కల్యాణ్ మేళా

జంగారెడ్డిగూడెం: చిరు వ్యాపారుల అభివృద్ధి, సంక్షేమం దృష్ట్యా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పీఎం స్వానిధి లోన్ అందిస్తున్నాయని మున్సిపల్ కమిషనర్ కేవీ రమణ తెలిపారు. సోమవారం జంగారెడ్డిగూడెం రోటరీ క్లబ్ కమ్యూనిటీ హాల్‌లో లోక కల్యాణ్ మేళాను నిర్వహించారు. అర్హులైన వీధి వ్యాపారులను గుర్తించి వారికి లోన్ ప్రాసెస్ చేస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కె.వెంకటరమణతో పాటు, ఐసీడీఎస్ సీడీపీవో బ్యూలా, ఎస్‌బీఐ, చైతన్య గోదావరి బ్యాంక్ మేనేజర్లు పాల్గొన్నారు.